# నవజ్యోతి

తెలుగు దినపత్రిక

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 01 సంచిక : 290 | ఎడిటర్.: మన్నే లక్ష్మణ్ | వెల:5/- | పేజీలు: 8 | మంగళవారం 11-08-2026


## రాహుల్ సభ సక్సెస్‌తోనే నన్ను రాజకీయంగా టార్గెట్ చేశారు



- పీడీ యాక్ట్‌తో ఏడాది జైలుకు పంపేందుకు కుట్ర జరిగిందని ఆరోపణ
- ఇన్నాళ్లు బాధను నాలోనే దాచుకున్నా..

8

## స్వాతంత్ర్య సమరయోధుల స్మరణ కోసమే హర్ ఘర్ తిరంగా

- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి: కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



7

# యూపీఐపై ఛార్జీలు లేవు

- నిర్మలా సీతారామన్ స్పష్టీకరణ
- వినియోగదారులకు పన్ను ఉండదు
- ఎండీఆర్‌పై ఇంకా నిర్ణయం లేదు
- రోజువారీ కొనుగోళ్లకు ఊరట

2

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా చేసే లావాదేవీలపై వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు లేదా పన్నులు విధించే ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికి లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. పన్నుల, ఇతర చట్టాల సవరణ బిల్లు–2026కు పార్లమెంట్ ఆమోదం లభించిన సందర్భంగా సోమవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు.





# ఎర్రకోటపై తొలిసారి వందేమాతరం

- స్వాతంత్ర్య వేడుకల్లో ప్రత్యేక గీతాలాపన
- 150 ఏళ్ల సందర్భంగా ఘన నివాళి
- యువశక్తికి ప్రాధాన్యమివ్వనున్న వేడుకలు
- వందేమాతరం అవమానంపై కఠిన శిక్షలు

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఢిల్లీలోని ఎర్రకోటపై తొలిసారిగా వందేమాతరం గేయం ఆలపించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య వేడుకల్లో ఈ ప్రత్యేక గీతాలాపన జరగనుంది. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు రక్షణ శాఖ కార్యదర్శి ఆర్‌కే సింగ్ వెల్లడించారు.

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటకు చేరుకున్న అనంతరం వందేమాతరం గేయాన్ని ఆలపిస్తారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యువశక్తికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలన్న లక్ష్యంలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ఈ వేడుకల ద్వారా చాటిచెప్పనున్నారు.

మిగతా 2 లో..

## వరుణదేవునికి రేవంత్ ప్రత్యేక పూజలు

- రేవంత్ రెడ్డి దంపతుల పూర్ణాహుతి
- 108 మంది రుత్వికులతో యాగం
- ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల హాజరు
- సాగర్‌లో ఘనంగా మహా వరుణయాగం



2

## భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం

- సీఎం చంద్రబాబు నాయుడు
- 2027 నాటికి రీసర్వే పూర్తి
- కొత్త పాస్‌బుక్కులకు భద్రత



2

# విద్యార్థులపై లాఠీఛార్జ్‌పై రాహుల్ ఆగ్రహం



2

- శాంతియుత నిరసనను అణచొద్దు
- చర్చలతో సమస్య పరిష్కరించాలి
- జార్ఖండ్ ప్రభుత్వానికి సూచన
- అమిత్ షాపైనా ప్రశ్నలు

## ప్రజాస్వామ్య సహకారానికి మరింత బలం

- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో సురినామ్ రాయబారి భేటీ
- ఎన్నికల నిర్వహణలో సహకారం విస్తరణపై చర్చ
- ఎన్నికల సిబ్బంది శిక్షణకు పరస్పర అంగీకారం



**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇంటర్నేషనల్ ఐడియా సభ్య దేశాల మండలి అధ్యక్షుడు జ్ఞానేశ్ కుమార్ సోమవారం సురినామ్ గణరాజ్య రాయబారి హనిషా జైరామ్‌తో న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య ప్రజాస్వామ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియల పారదర్శకత, పరస్పర అనుభవాల మార్పిడి వంటి అంశాలు సమావేశంలో ప్రాధాన్యంగా నిలిచాయి.

మిగతా 2 లో..

## భక్తి గీతాల అపహాస్యంపై పవన్ ఆగ్రహం

- పవిత్ర నామాలపై పేరడీలను ఖండన
- భక్తుల మనోభావాలను గౌరవించాలి
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- పవిత్ర అంశాలపై సంయమనం పాటించాలి

2



## పాలమూరు డీపీఆర్‌పై కేంద్రం తీరుపై విమర్శలు

- కేంద్రం నిర్ణయాన్ని తప్పుబట్టిన మాజీ మంత్రి
- కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ
- తెలంగాణ నీటి హక్కులపై ప్రశ్నలు

2



పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సమగ్ర ప్రాజెక్టు నివేదికను కేంద్రం తిప్పి పంపడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు.

## పెద్ది సేవలు చిరస్మరణీయం



2

- హరీశ్‌రావు నివాళులు
- నర్సంపేట అభివృద్ధికి కృషి
- కుటుంబానికి అండగా ఉంటాం

## అన్ని నియోజకవర్గాలకు సమాన అభివృద్ధే లక్ష్యం



2



## కాళేశ్వరం మోటార్లు వెంటనే ప్రారంభించాలి

- హరీష్ రావు లేఖతో ప్రభుత్వానికి విజ్ఞప్తి
- నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్
- రిజర్వాయర్లు నింపి ఆందోళన తొలగించాలని సూచన

2

## ఎర్రకోటపై తొలిసారి వందేమాతరం

**మొదటిపేజీ తరువాయి**

వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని రగిలించిన గేయంగా వందేమాతరానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ గేయాన్ని ఆలపించడం ద్వారా దాని చారిత్రక ప్రాధాన్యాన్ని మరోసారి దేశానికి చాటిచెప్పనున్నారు. వందేమాతరం గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించడం, దాని ఆలాపనకు ఆటంకం కలిగించడం లేదా అడ్డుకోవడం వంటి చర్యలకు శిక్షలు విధించే నిబంధనలు అందులో పొందుపరిచినట్లు కేంద్రం తెలిపింది. నిబంధనలను ఉల్లంఘించిన వారికి గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. వందేమాతరం గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ 1875లో రచించారు. అనంతరం ఆయన రచించిన ఆనందమఠ్ నవలలో ఈ గేయాన్ని చేర్చారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వందేమాతరం ప్రజల్లో జాతీయ భావాన్ని, స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్యం అనంతరం దీనికి జాతీయ గేయం హోదా కల్పించారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఈసారి ప్రత్యేకంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వందేమాతరం గేయానికి 150 ఏళ్ల చారిత్రక సందర్భం, యువశక్తికి ప్రాధాన్యం, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని ప్రధాన అంశాలుగా తీసుకుని వేడుకలను నిర్వహించనున్నారు. ఎర్రకోటపై తొలిసారి వందేమాతరం గేయం ఆలపించనుండటంతో ఈ ఏడాది స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది.

## కాళేశ్వరం మోటార్లు వెంటనే ప్రారంభించాలి

**హైదరాబాద్, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపేందుకు మోటార్లను ప్రారంభించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకుని తక్షణమే నీటి పంపింగ్ చేపట్టాలని ఆయన కోరారు. ప్రస్తుతం వానాకాలం సాగు సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తగినంత వర్షపాతం లేకపోవడం, మరోవైపు రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నిల్వ చేయకపోవడంతో సాగు పనులు ముందుకు సాగడం లేదని లేఖలో వివరించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, నృసింహ (బస్వాపూర్) రిజర్వాయర్లను నింపితే సుమారు నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందే అవకాశం ఉందని హరీష్ రావు తెలిపారు. మిడ్ మానేరు రిజర్వాయర్‌లో ప్రస్తుతం గణనీయమైన నీటి నిల్వలు ఉన్నాయని, వాటిని వినియోగించి వెంటనే నీటి పంపింగ్ ప్రారంభించాలని సూచించారు.

**- హరీష్ రావు ప్రస్తావించిన నీటి లభ్యత**

మిడ్ మానేరు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 27 టీఎంసీలు కాగా ప్రస్తుతం సుమారు 22 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని హరీష్ రావు పేర్కొన్నారు. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపాలని కోరారు.

## వరుణదేవునికి రేవంత్ ప్రత్యేక పూజలు

**నాగార్జునసాగర్, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

నాగార్జునసాగర్, ఆగస్టు 10 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మహా వరుణయాగం సోమవారం నాగార్జునసాగర్‌లో ఘనంగా ముగిసింది. కృష్ణానది తీరంలోని విజయ్ విహారం వద్ద నిర్వహించిన ఈ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని శాస్త్రోక్తంగా పూర్ణాహుతి సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, వైదిక క్రతువుల మధ్య భక్తిశ్రద్ధలతో యాగం కొనసాగింది. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులు 11 హోమగుండాల వద్ద ప్రత్యేక హోమాలు నిర్వహించారు. వరుణదేవుని అనుగ్రహం కోసం వైదిక పద్ధతిలో యజ్ఞక్రతువులు చేపట్టి రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తొలగాలని ప్రార్థనలు చేశారు. ఈ యాగంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ మహా వరుణయాగాన్ని నిర్వహించింది. వర్షాలపై ఆధారపడిన వ్యవసాయ రంగానికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురవాలని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ సహా అన్ని ప్రధాన జలాశయాలు నిండాలని, చెరువులు, కుంటలు జలకళతో కళకళలాడాలని ఆకాంక్షించారు. భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి కొరత లేకుండా ఉండాలని కోరుకున్నారు. భారతీయ సంస్కృతిలో ప్రకృతిని ఆరాధిస్తూ యాగాలు, యజ్ఞాలు నిర్వహించడం శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయమని ఈ సందర్భంగా ప్రస్తావించారు. శాస్త్రీయ అంచనాలు, ప్రణాళికలతో పాటు ప్రకృతి పట్ల గౌరవాన్ని వ్యక్తం చేసే ఆధ్యాత్మిక సంప్రదాయాలను కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య సహకారానికి మరింత బలం

**మొదటిపేజీ తరువాయి**

అంతర్జాతీయ ప్రజాస్వామ్య మరియు ఎన్నికల సహకార సదస్సు–2026లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా రెండు దేశాలు ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించాయి. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో పరస్పర సహకారం కొనసాగించాలని ఇరుపక్షాలు పునరుద్ఘాటించాయి. ఎన్నికల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా పరస్పర సహకారాన్ని విస్తరించేందుకు అంగీకరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఉత్తమ విధానాలను పంచుకోవడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని భావించారు. ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో కూడా కలిసి పని చేయాలని నిర్ణయించారు. శిక్షణ, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఎన్నికల ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించే అవకాశాలపై చర్చించారు. ఈ భేటీ భారత్–సురినామ్ మధ్య ప్రజాస్వామ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలక అడుగుగా భావిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ రంగంలో సహకారం పెరగడం ద్వారా రెండు దేశాలు పరస్పర అనుభవాలను వినియోగించుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు లేవు

**మొదటిపేజీ తరువాయి**

యూపీఐ వినియోగంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు మంత్రి స్పష్టత ఇచ్చారు. లోక్‌సభలో గత వారం ఆమోదం పొందిన ఈ బిల్లును రాజ్యసభ సోమవారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ చెల్లింపులు, పరిష్కార వ్యవస్థల చట్టంలోని సెక్షన్ 10ఏకు చేసిన సవరణ కేవలం వెసులుబాటు కల్పించే నిబంధన మాత్రమేనని వివరించారు. ఈ మార్పు ద్వారా యూపీఐ వినియోగదారులపై లావాదేవీ ఛార్జీలు లేదా పన్నులు విధించే అవకాశం కల్పించలేదని స్పష్టం చేశారు. యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించనున్నారంటూ వస్తున్న వార్తలపైనా ఆర్థిక మంత్రి వివరణ ఇచ్చారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం దీనికి సంబంధించిన అంశాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టీరింగ్ కమిటీ పరిశీలిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి ఎండీఆర్ విధానాన్ని ఖరారు చేయలేదని స్పష్టం చేశారు. దీంతో యూపీఐ చెల్లింపులపై తక్షణమే కొత్త రుసుములు అమల్లోకి వస్తాయన్న ప్రచారానికి తెరపడింది. భవిష్యత్తులో ఎండీఆర్ విధించే పరిస్థితి ఏర్పడినా అది నిర్దిష్ట పరిమితికి మించిన అధిక విలువ కలిగిన వ్యాపార లావాదేవీలకు మాత్రమే వర్తించే అవకాశం ఉందని అధికారులు గతంలో వెల్లడించారు. పాలు, కూరగాయలు, కిరాణా వంటి రోజువారీ అవసరాల కొనుగోళ్లలో 90 శాతానికి పైగా లావాదేవీలు వ్యాపారులకు కూడా ఉచితంగానే కొనసాగుతాయని పేర్కొన్నారు. చిన్న మొత్తాల డిజిటల్ చెల్లింపులపై రుసుములు విధించే ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు. యూపీఐ అందుబాటులోకి వచ్చిన తర్వాత దేశంలో డిజిటల్ చెల్లింపుల విధానంలో గణనీయమైన మార్పు వచ్చింది. 2016లో ప్రారంభమైన యూపీఐ 2020 జనవరి నుంచి ఉచిత సేవలను అందిస్తూ విస్తృతంగా వినియోగంలోకి వచ్చింది. ప్రస్తుతం చిన్న దుకాణాల నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు వివిధ రంగాల్లో యూపీఐ చెల్లింపులు సాధారణంగా మారాయి. వేగవంతమైన, సులభమైన చెల్లింపుల విధానంగా ఇది ప్రజలకు అందుబాటులో ఉంది. యూపీఐ లావాదేవీలపై వినియోగదారులకు ఛార్జీలు విధించే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడంతో డిజిటల్ చెల్లింపులు చేసే ప్రజలకు ఊరట లభించింది. అదే సమయంలో భవిష్యత్తులో ఎండీఆర్‌కు సంబంధించి ఎలాంటి విధానం రూపొందించినా సంబంధిత వర్గాల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్రం సంకేతాలు ఇచ్చింది. ప్రస్తుతం యూపీఐ వినియోగదారులు ఎలాంటి అదనపు లావాదేవీ ఛార్జీలు లేదా పన్నుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

# అన్ని నియోజకవర్గాలకు సమాన అభివృద్ధే లక్ష్యం

**హనుమకొండ, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

ప్రజాప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని నియోజకవర్గాలకు సమాన అభివృద్ధి, సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో కలిసి హనుమకొండ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో రూ.3.23 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.3.25 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అవసరమైన హాస్టల్ సామగ్రిని అందజేయడంతో పాటు ఎస్‌ఎస్‌సీ, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను సత్కరించారు. తర్వాత హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో గూడూరు, కమలాపూర్, మర్రిపెల్లిగూడెం గ్రామాలకు చెందిన 394 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. పేదల ఆత్మగౌరవానికి సొంత ఇల్లు ఒక ప్రతీక అని పేర్కొన్న మంత్రి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నివాస సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం వందల కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని తెలిపారు. మౌలిక సదుపాయాలు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడా లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని మంత్రి విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్మరించబడటంతో రాష్ట్రం అప్పుల భారం మోసిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.

## విద్యార్థులపై లాఠీఛార్జ్‌పై రాహుల్ ఆగ్రహం

**రాంచీ, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

జార్ఖండ్‌లో పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్, బాష్పవాయువు, వాటర్ కెనాన్లు ప్రయోగించడంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని, తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న వారిపై బలప్రయోగం చేయడం సరికాదని అన్నారు. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించాలని జార్ఖండ్ ప్రభుత్వానికి సూచించారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా విద్యార్థులు గత నెల నుంచి రాజధాని రాంచీలో ఆందోళన చేస్తున్నారు. ఈ అంశంపై విద్యార్థి సంఘాల ప్రతినిధులతో ప్రభుత్వం పలుమార్లు చర్చలు జరిపినప్పటికీ అవి ఫలించలేదు. విద్యార్థుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో సోమవారం వారు అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించారు. విద్యార్థులను పోలీసులు అడ్డుకునే క్రమంలో లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువు, నీటి ఫిరంగులను ప్రయోగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులపై బలప్రయోగం చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదని రాహుల్ గాంధీ అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఆందోళనకు కారణాలను అర్థం చేసుకుని, వారి ప్రతినిధులతో చర్చించి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. జార్ఖండ్‌లో అధికార కూటమిలో కాంగ్రెస్ కూడా భాగస్వామిగా ఉంది. జార్ఖండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్, వామపక్ష పార్టీలతో కలిసి కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. అత్యధిక స్థానాలు కలిగిన జార్ఖండ్ ముక్తి మోర్చా నేతృత్వంలో ప్రభుత్వం పనిచేస్తోంది.

## పాలమూరు డీపీఆర్‌పై కేంద్రం తీరుపై విమర్శలు

**హైదరాబాద్, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సమగ్ర ప్రాజెక్టు నివేదికను కేంద్రం తిప్పి పంపడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులకు సంబంధించిన అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అధికారుల చేతిలో పెట్టిందని విమర్శించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ప్రశ్నలు సంధించారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులకు లేని అభ్యంతరాలు పాలమూరు–రంగారెడ్డి పథకానికి ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు అనుకూలంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలను పక్కన పెడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి హైడ్రాలజీ మినహా ఇతర అనుమతులను సాధించినట్లు నిరంజన్‌రెడ్డి తెలిపారు. చివరి దశలో సమగ్ర ప్రాజెక్టు నివేదికను వెనక్కి పంపడం సరికాదన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా అనుమతి ఇచ్చిన నేపథ్యంలో పర్యావరణ అనుమతులకు సంబంధించిన అంశం కూడా పరిష్కారమైనట్లేనని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రధానంగా నీటి కేటాయింపులకు సంబంధించిన హైడ్రాలజీ అంశమే మిగిలి ఉందన్నారు. హైడ్రాలజీకి సంబంధించిన అంశం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ పరిధిలో ఉందని మాజీ మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గతంలోనే తనకు కేటాయించిన నీటి వాటా నుంచి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 90 టీఎంసీల నీటిని కేటాయించుకుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు సమగ్ర ప్రాజెక్టు నివేదికను కేంద్రం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్ర ప్రాజెక్టుల కోసం పార్లమెంటులో గళమెత్తడం లేదని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కర్ణాటకలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించిన కేంద్రం పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందుకు జాతీయ హోదా ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

# పెద్ది సేవలు చిరస్మరణీయం

**నర్సంపేట, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమానికి, ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నల్లబెల్లిలో సోమవారం నిర్వహించిన పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కర్మ, సంస్మరణ సభలో హరీశ్‌రావు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో తనకున్న పాతికేళ్ల అనుబంధాన్ని, తెలంగాణ ఉద్యమ సమయంలో కలిసి పనిచేసిన రోజులను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో తనకు రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ అనుబంధం ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా ఆయనతో కలిసి అనేక ఉద్యమాలు, పోరాటాలు, ఉపఎన్నికల్లో పనిచేశానని గుర్తుచేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు, ఆస్తులు, పదవులను సైతం లెక్కచేయకుండా పోరాడిన నిస్వార్థ ఉద్యమకారుడని కొనియాడారు. మానుకోట ఘటన, పరకాల, స్టేషన్ ఘన్‌పూర్ ఉపఎన్నికల సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోరాట స్ఫూర్తి, కష్టం ప్రత్యేకంగా కనిపించేవని చెప్పారు. తెలంగాణ సాధించే వరకు పోరాడి, రాష్ట్రం ఏర్పడిన తర్వాత నర్సంపేట అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు.

## భక్తి గీతాల అపహాస్యంపై పవన్ ఆగ్రహం

**అమరావతి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

దైవ నామాలు, భక్తి గీతాలను రాజకీయ ప్రయోజనాల కోసం పేరడీలుగా మార్చి అపహాస్యం చేయడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్ర నామాలను కించపరిచేలా వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నెల్లూరు నగరంలో చోటుచేసుకున్న ఘటనను పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో పవిత్రమైన గోవింద నామాలను పేరడీగా ఉపయోగించారని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని పేర్కొన్నారు. ధార్మిక విశ్వాసాలకు సంబంధించిన పవిత్ర నామాలను రాజకీయ కార్యక్రమాల్లో అపహాస్యంగా ఉపయోగించడం సముచితం కాదని అన్నారు. ఇలాంటి చర్యలు కేవలం అపహాస్యానికి పరిమితం కాకుండా మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టే పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు, నిరసనలు ఏవైనా ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉండాలని సూచించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ధార్మిక విశ్వాసాలతో ముడిపడిన అంశాలను చులకనగా చూడటం లేదా వాటిని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదని స్పష్టం చేశారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ వ్యవహరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

## భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం

**కైకలూరు, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులు, భూయజమానులకు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో సోమవారం నిర్వహించిన 'మీ భూమి–మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ను ముఖ్యమంత్రి అందజేసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు కేటాయించిన భూములను సెక్షన్ 22–ఏ పరిధిలో చేర్చి ఇబ్బందులకు గురిచేసిన సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించి వారికి పట్టాలు అందించిందని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల నిర్వహణలో లోపాలు చోటుచేసుకున్నాయని చంద్రబాబు ఆరోపించారు. 2019 నుంచి 2024 మధ్య భూములు, ఆస్తులను డిజిటల్ విధానంలో సెక్షన్ 22–ఏ పరిధిలోకి చేర్చడం వల్ల అనేక వివాదాలు ఏర్పడ్డాయని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూ సమస్యలపై పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయని తెలిపారు.

# ప్రధాన రోడ్డు ప్రక్కనే చెత్త కుప్పలు..
# అధికారుల చూపు ఎక్కడ?

- **గండి మైసమ్మ–నర్సాపూర్ రోడ్డు ప్రక్కన చెత్త మకాం**
- **ఫుట్‌పాత్‌కు చెత్త కబ్జా..శానిటేషన్ సిబ్బంది ఏం చేస్తున్నారు?**
- **వారం రోజులుగా చెత్తే దర్శనం..పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8: (నవజ్యోతి ప్రతినిధి)**





ప్రజల రాకపోకలకు కీలకమైన ప్రధాన రహదారులపైనే పారిశుద్ధ్య నిర్వహణ గాడి తప్పుతోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండి మైసమ్మ నుంచి నర్సాపూర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఎంఆర్ఎఫ్ షోరూమ్ సమీపంలో ఫుట్‌పాత్ చెత్తాచెదారానికి అడ్డాగా మారింది. గత వారం రోజులుగా రోడ్డు పక్కనే చెత్త పేరుకుపోయి దర్శనమిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రధాన రహదారి ప్రక్కనే ఈ దుస్థితా?**

నిత్యం వందలాది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారి పక్కనే చెత్త పేరుకుపోవడం పారిశుద్ధ్య నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన సిబ్బంది, అధికారులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపక్కన చెత్త పేరుకుపోతున్నా శానిటేషన్ సిబ్బంది దృష్టికి రాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**కాలనీల్లో పరిస్థితి ఎలా ఉందో?**

ప్రధాన రహదారి పక్కనే వారం రోజులుగా చెత్త పేరుకుపోయి ఉంటే.. అంతర్గత కాలనీలు, వీధుల్లో పారిశుద్ధ్య పరిస్థితి ఎలా ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెత్తను సకాలంలో తొలగించకపోతే దుర్వాసన, దోమల బెడదతో పాటు ప్రజారోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు**

పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారా? చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి వెంటనే తొలగించే వ్యవస్థ ఉందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారి పక్కనే పరిస్థితి ఇలా ఉంటే అధికారులు చేపడుతున్న పారిశుద్ధ్య చర్యలు ఎంతవరకు ఫలిస్తున్నాయన్నదే చర్చనీయాంశంగా మారింది.

**ఇప్పటికైనా స్పందించాలి**

గండి మైసమ్మ–నర్సాపూర్ ప్రధాన రహదారిపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డు ఇరువైపులా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, భవిష్యత్తులో చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బుల్కాపురంలో వైభవంగా బోనాల పండుగ...

- **అమ్మవారికి బోనం సమర్పించిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి.**

**ఉమ్మడి రంగారెడ్డి/ శంకర్ పల్లి, ఆగస్టు 10, (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి) :**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపురం గ్రామంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శంకర్ పల్లి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు, బాధలు, ఇబ్బందులు కలగకుండా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ పరిసరాలు



భక్తులతో కిటకిటలాడాయి. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సందడి, మంగళ వాయిద్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో బుల్కాపురం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులంతా కలిసికట్టుగా పాల్గొనడంతో బోనాల పండుగ వేడుకలు కన్నుల పండువగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.

# మత్స్యకారులందరికీ రూ. 5 లక్షల ప్రమాద బీమా: మంత్రి శ్రీహరి

**హైదరాబాద్ ఆగస్టు 10 (నవజ్యోతి బ్యూరో చీఫ్ టి రాజగోపాల్)**

తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల కోసం ప్రభుత్వం రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించిందని మంత్రి శ్రీహరి తెలిపారు. ఈ పథకానికి సంబంధించిన ముఖ్య విశేషాలు ఇలా ఉన్నాయి:

**అర్హత:** 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల మత్స్యకారులు ఈ పథకానికి అర్హులు.

**రిజిస్ట్రేషన్లు:** ఇప్పటివరకు ఈ పథకం కింద 4,21,767 మంది మత్స్యకారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

**ప్రీమియం చెల్లింపు:** ఈ పథకం యొక్క ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర





ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయి. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 21,34,79,673 అందిస్తోంది.

**బీమా పరిహారం వివరాలు:**

ప్రమాదవశాత్తూ మరణించినా లేదా పూర్తి వైకల్యానికి గురైనా: రూ. 5 లక్షలు

**పాక్షిక వైకల్యానికి గురైతే:** రూ. 2.5 లక్షలు ప్రమాద చికిత్స ఖర్చుల కోసం: రూ. 25,000 వరకు అందజేస్తారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు

**బీజేపీ వాజేడు మండల అధ్యక్షులు పెద్ది జగపతిబాబు.**

**వాజేడు నవజ్యోతి ప్రతినిధి. ఆగష్టు10. వాజేడు.**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వాజేడు మండలంలోని ఆదివాసీ గిరిజన సోదరసోదరీమణులందరికీ, కోయ, నాయకపోడ్, గోండు,చెంచు తదితర గిరిజన బిడ్డలందరికీ భారతీయ జనతా పార్టీ (BJP) వాజేడు మండల పార్టీ తరపున, వ్యక్తిగతంగా నా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రకృతితో మమేకమై, మన సంస్కృతి, సాంప్రదాయాలను, అడవులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న అటవీ బిడ్డలు మన ఆదివాసీలు. దేశ సంస్కృతికి, పోరాట పటిమకు ఆదివాసీలే మూలస్తంభాలు. కమ్యూనిస్ట్ దౌర్జన్యాలు, నాటి బ్రిటిష్ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి సీతారామరాజు, కొమురం భీమ్, బిర్సా ముండా వంటి మహోనీయుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమైనవనీ దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఒక గిరిజన బిడ్డ అయిన శ్రీమతి ద్రౌపది ముర్ము ని భారత రాష్ట్రపతిగా గౌరవించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వానిదే. భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నవంబర్ 15ను "జాతీయ జాతీయ గౌరవ దివస్" గా ప్రకటించి గిరిజన యోధులకు సముచిత స్థానం కల్పించిన ఘనత మోదీ



ప్రభుత్వానికే చెందుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వాజేడు మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఉపాధి, రహదారులు, తాగునీరు, విద్యుత్ మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణం ద్వారా ఆదివాసీల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందనీ అన్నారు. వాజేడు మండలంలోని ఆదివాసీల భూ సమస్యలు, పోడు భూముల హక్కులు, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి బీజేపీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నామని తెలిపారు. గిరిజన యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా అందేలా మా పోరాటం కొనసాగుతుందనీ ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటాలు, వారి ప్రత్యేక హక్కుల పరిరక్షణకు బీజేపీ శ్రేణులు ఎల్లవేళలా అండగా ఉంటాయని తెలియజేస్తూ.. మరొకసారి గిరిజన సోదరులందరికీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మూసాపేటలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కూకట్‌పల్లి, ఆగస్టు 10, (నవజ్యోతి ప్రతినిధి):**



మూసాపేట చిత్తారమ్మ ఆలయం వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కూకట్‌పల్లి పోలీసులు వెల్లడించారు. ఆదివారం అర్ధరాత్రి ఫుట్‌పాత్‌పై సుమారు 50 నుంచి 55 ఏళ్ల వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నట్లు పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారని చెప్పారు. స్థానికుల సమాచారం మేరకు మృతుడు యాచకుడని, భిక్షాటన చేస్తూ అక్కడే నిద్రించేవాడని తెలిపారు.మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని, ఫిట్స్ రావడంతో మరణించి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నట్లు వివరించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మరణానికి గల కచ్చితమైన కారణాలు స్పష్టమవుతాయని పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని గుర్తింపు కోసం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

## బాలానగర్ లో ఘనంగా అమ్మవారి తొట్టెల ఊరేగింపు



**హైదరాబాద్ ఆగస్టు 10 (నవజ్యోతి బ్యూరో చీఫ్ టి రాజగోపాల్)**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా బాలానగర్ పరిధిలోని ఇంద్రానగర్, గౌతమ్ నగర్ సాయినగర్, మరియు రాజు కాలనీల్లో అమ్మవారి తొట్టెలు, పలారం బండి ఊరేగింపులు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ జానపద, సాంస్కృతిక కళాబృందాల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు. అనంతరం, ఊరేగింపులో నెలకొన్న ఆధ్యాత్మిక ఉత్సాహంలో భాగంగా ఆయన స్వయంగా భక్తులతో కలిసి డప్పుల చప్పుళ్లకు, దరువులకు ఉత్సాహంగా నృత్యం చేసి అందరిలో జోష్ నింపారు. కాలనీ వాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో త్వరలోనే ఉచితంగా MRI సేవలు!

**హైదరాబాద్ ఆగస్టు 10 (నవజ్యోతి బ్యూరో చీఫ్ టి రాజగోపాల్)**



తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా ఆసుపత్రుల్లో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) విధానంలో ఉచితంగా ఎమ్మారై (MRI) స్కానింగ్ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ విధానం ప్రకారం ఎమ్మారై మెషీన్ల కొనుగోలు, అవసరమైన టెక్నీషియన్ల నియామకం వంటి బాధ్యతలను ప్రైవేటు సంస్థలే చూసుకుంటాయి. రోగులకు చేసిన స్కాన్ల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం ఆయా సంస్థలకు రీయింబర్స్‌మెంట్ (చెల్లింపులు) చేయనుంది. ఈ ఉచిత ఎమ్మారై సేవల పథకాన్ని తొలుత పైలట్ ప్రాజెక్టుగా నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యం

**కూకట్ పల్లి, ఆగస్టు 10, ( నవజ్యోతి ప్రతినిధి) :**



కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి ప్రశాంత్ కాలనీలో కత్రావత్ రాములు (60) అదృశ్యమయ్యాడు. ఆగస్టు 5న రాత్రి చెల్లి బుజ్జితో జరిగిన గొడవతో మనస్థాపం చెందిన రాములు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఆగస్టు 7న బంధువు వినోద్‌కు రాములు కనిపించినా ఇంకా ఇంటికి చేరలేదు. తెలుపు రంగు చొక్కా, నల్ల ప్యాంటు ధరించిన రాములు కుడి కాలు కాస్త వంకరగా ఉంటుందని, చేతిపై శివుడి పచ్చబొట్టు ఉందని అతడి భార్య జెమిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ దత్తాత్రేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యలపై నిరంతరం పోరాడుతాం

### టిడబ్ల్యూజెయఫ్ కార్యదర్శి సత్యం



**పటాన్చెరు(జిన్నారం),ఆగస్టు 10(నవజ్యోతి ప్రతినిధి):**

జర్నలిస్టుల సమస్యలపై యూనియన్లకు అతీతంగా నిరంతరం పోరాడతామని పటాన్ చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి కొత్తకొండ సత్యం అన్నారు. సోమవారం నాడు జిన్నారం మున్సిపల్ కేంద్రంలోపలువురు సీనియర్ జర్నలిస్టులు ఇటీవల పటాన్చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో మహాసభలో కార్యదర్శిగా తిరిగి కొత్తకొండ సత్యం ఎన్నికైన సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సత్కరించి శుభకాంక్షలు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ మా యొక్క ఫెడరేషన్ సంఘంపై అభిమానంతో మమ్మల్ని సత్కరించిన జర్నలిస్టులకు పటాన్ చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్,మహేష్ గౌడ్,విజయ్, జింకల శ్రీనివాస్, మున్నీ శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్ ఐఆర్ ఓటరు నమోదు..

### పర్యవేక్షించిన దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఆగస్టు 10, ( నవజ్యోతి ప్రతినిధి) :**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (sir) నమోదు ప్రక్రియ ముగిసింది. ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో సోమవారం నిర్వహించిన ఎస్ఐఆర్ ముగింపు కార్యక్రమాన్ని ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఆఖరి రోజున అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకున్నారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి కృషి చేసిన అధికారులు, బిఎల్ఓలు, బిఎల్ఏలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, నాగేష్ గౌడ్, జగదీష్, రామకృష్ణ, సీఓ ముస్తఫా, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఘనంగా నత్తి మల్లేష్ జన్మదిన వేడుకలు.. పాల్గొన్న నాయకులు



**మనోహరబాద్, 10 ఆగష్టు ( నవజ్యోతి ప్రతినిధి నవీన్ ) :**

సిద్దిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి & కళ్ళకల్ మాజీ సర్పంచ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేకులలో మండలంలోని ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొని శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర సభ్యులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ , నాగరాజు, గౌతోజీగూడెం ఉపసర్పంచ్ యెర్ర నాగరాజు, కాళిదాసు, కనిగిరి రవి, మురళి, మరియు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**వేములపల్లి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని సల్కునూర్ గ్రామానికి చెందిన అంకెపాక తిరుపతయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సల్కునూర్ గ్రామంలోని తిరుపతయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రెగట్టే రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, రావు యల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ నారబోయిన సతీష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు అంకెపాక కోటేష్, నకిరేకంటి కిరణ్, అంకెపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్ కథలో అసలు ట్విస్ట్ ఏంటి..?

- నోటీసు లేదు?...చర్య లేదు...?చివరకు పరిశ్రమే మొదలైంది
- ఫైళ్లలో చట్టం.. క్షేత్రస్థాయిలో అక్రమం..!
- ఎస్వీ కో-ఆపరేటివ్‌లో నిబంధనలు గాలికొదిలేశారా..?

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10: (నవజ్యోతి ప్రతినిధి):**

జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఎస్.వి. కో-ఆపరేటివ్ ఇండస్ట్రీలో మరోసారి వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. వర్ష్ టెక్నో ఇండో-ఎక్విప్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.2Aలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భారీ షెడ్‌పై గతంలో పలు మార్లు వార్తలు వెలువడినా, సంబంధిత అధికారులు మాత్రం నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిర్మాణం జరుగుతున్న దశలోనే నిబంధనల ఉల్లంఘనలపై హెచ్చరికలు వచ్చినా.. అధికారులు కనీసం తనిఖీలు నిర్వహించకపోవడం, ఎలాంటి నోటీసులు జారీ చేశారా? లేదా? నిర్మాణం పూర్తయ్యే వరకు చూస్తూ ఉండిపోవడంపై ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చివరకు షెడ్ నిర్మాణం పూర్తై, అందులో పరిశ్రమ కార్యకలాపాలు సైతం ప్రారంభమేవడంతో "చట్టం ఒకరికేనా..? లేక అందరికీనా..?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.



**ఓసీ ఉందా..?లేకుండానే కార్యకలాపాలా..?**

పారిశ్రామిక నిబంధనల ప్రకారం నిర్మాణం పూర్తయిన తర్వాత సంబంధిత శాఖల అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (OC)తో పాటు ఇతర క్లియరెన్స్‌లు తప్పనిసరి. అయితే ఈ షెడ్‌కు నిజంగా ఓసీ జారీ అయిందా..? ఒకవేళ జారీ అయితే అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన షెడ్ కు ఎలా ఇచ్చారు..? ఒకవేళ ఇవ్వకపోతే, ఓసీ లేకుండానే పరిశ్రమ కార్యకలాపాలు ఎలా కొనసాగుతున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తోంది**

అక్రమ నిర్మాణంపై వరుస కథనాలు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణమేంటన్నది ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా..? లేక అక్రమ నిర్మాణదారులకు ప్రత్యక్ష, పరోక్ష సహకారమా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణం పూర్తయ్యే వరకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పనులు సాగడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

పారిశ్రామికవర్గాల్లో తీవ్ర చర్చ?

ఎస్వీ కో-ఆపరేటివ్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం వల్ల భవిష్యత్తులో మరిన్ని అక్రమాలకు మార్గం సుగమమవుతుందని పారిశ్రామికవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. చట్టాన్ని పాటించే పరిశ్రమలకు ఒక న్యాయం.. నిబంధనలు అతిక్రమించే వారికి మరో న్యాయమా..? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**అనుమతుల ముసుగులో అసలు కథ ఏంటి?**

ఈ వ్యవహారంపై ఎస్వీ కో-ఆపరేటివ్ అధికారులు, సంబంధిత అనుమతి విభాగాలు ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. షెడ్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ఓసీ సంబంధించిన అన్ని పత్రాలను బహిర్గతం చేసి నిజానిజాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

# చైతన్యం వైపు ప్రజా అడుగులు..

### వ్యవస్థలో మొదలైన నిశ్శబ్ద విప్లవం!

**హైదరాబాద్ ఆగస్టు 10 (నవజ్యోతి బ్యూరో చీఫ్ టి రాజగోపాల్)**

"వ్యవస్థ మారదు.. ప్రజల్లో చైతన్యం రాదు" అనే నిరాశావాదానికి కాలం చెల్లుతోంది. సమాజంలో మార్పు అనేది ఒకరిద్దరితో మొదలై, ఇప్పుడు అది ఒక బలమైన ప్రవాహంగా మారుతోంది. నేటి పౌరుడు కేవలం ఓటరుగానే కాకుండా, వ్యవస్థను ప్రశ్నించే బాధ్యతాయుతమైన శక్తిగా రూపాంతరం చెందుతున్నాడు.

**ప్రశ్నించే తత్వమే మొదటి అడుగు**

గతంతో పోలిస్తే ప్రస్తుత సమాజంలో విద్యావంతుల సంఖ్య, సాంకేతిక పరిజ్ఞానం పెరిగాయి. సోషల్ మీడియా, సమాచార హక్కు చట్టం (RTI) వంటి సాధనాలతో సామాన్య ప్రజలు సైతం ప్రభుత్వాల పనితీరును, అవినీతిని ఎండగడుతున్నారు.



రోడ్ల దుస్థితి, పారిశుధ్య లోపాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆలస్యం వంటి అంశాలపై ప్రజలు గ్రూపులుగా ఏర్పడి అధికారులను నిలదీస్తున్నారు. ఈ ప్రశ్నించే తత్వమే వ్యవస్థలో మార్పునకు మొదటి పునాది.

**యువతలో మారుతున్న ఆలోచనా విధానం**

నేటి యువత కేవలం ఉద్యోగాలు, వ్యాపారాలకే పరిమితం కావడం లేదు. రాజకీయాల్లోకి, సామాజిక సేవల్లోకి చురుగ్గా అడుగుపెడుతున్నారు. స్వచ్ఛంద సంస్థల (NGOs) ద్వారా గ్రామాల దత్తత, పర్యావరణ పరిరక్షణ, ఉచిత విద్య వంటి కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. ఇది ప్రజల్లో వస్తున్న అంతర్గత చైతన్యానికి నిదర్శనం.

**ఓటు హక్కుపై పెరుగుతున్న అవగాహన**

ఉచితాలు, కులం, మతం వంటి తాత్కాలిక ప్రలోభాలకు లొంగకుండా.. అభివృద్ధి, విద్య, వైద్యం ఆధారంగా ఓటు వేసే ధోరణి పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తోంది. నోటా (NOTA) వినియోగం పెరగడం, సమర్థులైన స్వతంత్ర అభ్యర్థులకు మద్దతు పలకడం ద్వారా ప్రజలు రాజకీయ పార్టీలకు గట్టి హెచ్చరికలు పంపుతున్నారు.

**మార్పు ఒక నిరంతర ప్రక్రియ**

వ్యవస్థలో మార్పు అనేది ఒకే రోజులో వచ్చే అద్భుతం కాదు. అది ఒక నిరంతర ప్రక్రియ. చైతన్యం అనేది ఇప్పటికే ప్రజల ఆలోచనల్లో నాటుకుంది, అది ఆచరణలోకి వస్తోంది. పౌరులంతా తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించినప్పుడు ఆశించిన సంపూర్ణ మార్పు చాలా వేగంగా సాకారమవుతుంది. నిరాశను వీడి, ఆశావా దంతో అడుగులు వేస్తే రేపటి సమాజం మరింత పారదర్శకంగా, అవినీతి రహి తంగా మారడం ఖాయం. అని చెప్పవచ్చు.

# ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత నివ్వాలి

### జెడ్పి సిఈఓ శిరీష.

**నడిగూడెం ఆగస్టు 10 ( నవజ్యోతి ప్రతినిధి షేక్ నజీరుద్దీన్):**

ఏల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేనందున ఆరుతడి పంటలు సాగు చేయాలని జడ్పీ సీఈవో శిరీష కోరారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో రైతులతో మాట- పంట మార్పిడికి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగర్ కాలువ ద్వారా సాగు నీరు వచ్చే పరిస్థితి




లేనందున వరి పంటను సాగు చేసి రైతులు నష్టపోవద్దని ప్రభుత్వం రైతులకు పంట సాగుపై అవగాహన కల్పిస్తుంది అన్నారు.రైతులు వరికి బదులుగా ఇతర ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలైన మినుములు, బొబ్బర్లు ఉలువలు, కూరగాయ పంటలను సాగు చేయాలని కోరారు.ఆయిల్ పాంపై పంటను సాగు చేయుటకు రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులకు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందన్నారు.ఆరుతడి పంటలు సాగు చేయా లనుకునే రైతులకు ప్రభుత్వం విత్తనాలను అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి,ఎంపీడీవో మల్సూర్ నాయక్,సర్పంచ్ దున్నా శ్రీనివాస్,ఏఈఓ వెంకటరెడ్డి,జిపిఓ కోటయ్య, రైతులు పందిరి వెంకటరెడ్డి, వేపూరి సుదీర్ కుమార్, కాసాని వెంకన్న,ఎలకా రామిరెడ్డి,దేవ రంగుల నాగభూషణం,ఎలకా సంజీవరెడ్డి,బోళ్ళ సీతారామరెడ్డి,శ్రీరాముల శ్రీనివాస్,మల్లికంటి శ్రీహరి,కాటేబోయిన సోమయ్య,గుండు రమేష్, మేకల శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవిత చరిత్ర ను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి

- భారత రాజ్యాంగ రక్షణ కు పోరాడుదాం
- అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలి
- కాక్రోచ్ లాగ అంబేద్కర్ వాదులకు అంతం ఉండదు
- మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గుజ్జుక పరుశురాం



**కీసర, ఆగష్టు 10,(నవజ్యోతి ప్రతినిధి) :**

దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోనీ ఆర్ జి కె కాలనీలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల 28వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గుజ్జుక పరుశురాం హాజరై మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వేసిన బాటలో నడుస్తూ ఆయన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకపోవాలని, దళిత బహుజన, ముస్లిమ్, క్రిస్టియన్ మైనార్టీ బిడ్డలకు అండగా నిలవాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే దిశలో అందరు కలిసి పోరాడాలని కోరారు. రాబోయే కాలంలో మతతత్వ పార్టీలను బొందపెట్టాలని వెనుకబడిన తరగతుల వారిని కోరారు. కాక్రోచ్ లాగ అంబేద్కర్ వాదులకు అంతం ఉండదని అన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన కృషిని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పరుశురాం ను సంఘం నేతలు శాలువతో సన్మానించారు. అంబేద్కర్ యొక్క పుస్తకాన్ని బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్ ,దమ్మాయిగూడ డివిజన్ టిడిపి పార్టీ అధ్యక్షుడు కృష్ణ రావు, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి ఉల్లి సురేష్ , మాల సంఘం అధ్యక్షుడు కోలాటి రాజు, ప్రధాన కార్యదర్శి గౌతమ్, కోశాధికారి పాడుగుల రూప చంద్రమౌళి, సలహాదారులు మాదసి రవి, రాజేంద్ర ప్రసాద్, మైనార్టీ అధ్యక్షుడు యూనిస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామక్రిష్ణ , అంబేద్కర్ వాది పాడుగుల చంద్రమౌళి, ఖదీర్, రాంబాబు, రాధాక్రిష్ణ , వెంకటేశ్వర రావు, ఈశ్వరి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ పాదయాత్ర

- రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తాం - బంటు వెంకటేశ్వర్లు




**మిర్యాలగూడ, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి)**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర, ప్రచార యాత్రలో భాగంగా సోమవారం పట్టణంలో పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాదయాత్రలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగిందని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. వ్యవసాయానికి అవసరమైన ఎరువుల ధరలు పెరగడం వల్ల రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని వెంకటేశ్వర్లు అన్నారు. పెరుగుతున్న పెట్టుబడి వ్యయాలతో రైతులు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతే దేశానికి వెన్నెముక అని చెప్పే పాలకులు రైతుల వాస్తవ సమస్యలను పరిష్కరించడంలో మాత్రం విఫలమవుతున్నారని విమర్శించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను హరిస్తోందని ఆయన ఆరోపించారు. కొత్త లేబర్ కోడ్లు కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉన్నాయని, కార్మికుల ప్రయోజనాలకు అవి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. కార్మికులు, రైతులు, కర్షక కూలీలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు, ప్రచార జాతాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో రైతులు, కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థులు, కూలీలు, అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని బంటు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, పోలేపల్లి విజయ్ కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, సాలె జగన్, ప్రజానాట్యమండలి నాయకులు వెన్నెల వెంకన్న, కలకొండ శ్రీను, వంగూరు శీను, మహిళా సమైక్య నాయకురాళ్లు దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ, ఎస్కే షమీం, డి.శాంతి, లింగంపల్లి సైదమ్మ, జమ్ముల కోటయ్య, లక్ష్మయ్య, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బస్కర్ల పరమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా యశ్వంత్, బంటు దేవి వరప్రసాద్, చింతమల రాములు, గువ్వ వెంకటయ్య, నగేష్, వెంకన్న, శ్యామ్, భాష, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి హేమలత



**శివ్వంపేట, ఆగస్టు 10 ( నవ జ్యోతి ప్రతి నిధి ఆకుల శ్రీనివాస్ ) :**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం సికింద్లాపూర్ లో సోమవారం నాడు నర్సాపూర్ కోర్టు జడ్జి (న్యాయమూర్తి) హేమలత, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి సారా శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు ధనంజయ శర్మ, జూనియర్ సహాయకులు నరసింహారెడ్డి, శివ్వంపేట పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**రామాయంపేట,ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**

రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త సుధాకర్ రెడ్డి తల్లి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ నాయకురాలు పద్మాదేవేందర్ రెడ్డి సోమవారం కాట్రియాల్ గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కష్టసుఖాల్లో వారికి తోడుగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బిల్లం శ్యామ్ రెడ్డి, బిల్లం సాయిరెడ్డి, మైలారం బిక్షపతి, ఉపసర్పంచ్ బాబు,కమ్మరి సత్యపాల్,గడిల ప్రమోద్, బిల్లం మల్లారెడ్డి,కంది మల్లారెడ్డి, పర్వతపూర్ మాజీ సర్పంచ్ బోయినీ స్వామి, సుభాష్, చౌవన్ బాబు, కట్ట లక్ష్మణ్, గొల్లపల్లి మైసగౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ఎస్టీ మోర్చాలో శివుల నాయక్ కు కీలక బాధ్యతలు

- జిల్లా ఎస్టీ మోర్చాలో సోషల్ మీడియా కన్వీనర్‌గా నరేష్ నాయక్ నియామకం
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం : శివుల నాయక్,నరేష్ నాయక్.



**రామాయంపేట, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**

మెదక్ జిల్లా బీజేపీ గిరిజన మోర్చా నూతన జిల్లా కార్యవర్గంలో రామాయంపేట మండలం కాట్రియాల తండాకు చెందిన మూడవత్ శివుల నాయక్ కు కీలక బాధ్యతలు అప్పగించారు.అలాగే జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నరేష్ నాయక్‌ను నియమించారు.గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు లావడియా రాములు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు బాధ్యత పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా శివులు నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమితులైన నరేష్ నాయక్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను బీజేపీ వైపు ఆకర్షించేలా సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దస్ రాధమల్లేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఇన్‌చార్జి మధుసూదన్,జిల్లా కార్యదర్శి బిక్షపతి, గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు రెడ్య నాయక్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు ఖిచ్చి గ్యాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల బస్సు చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

- గీతన్నల చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ
- గీత కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి
- సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి



**రామాయంపేట,ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (KGKS) ఆధ్వర్యంలో చేపడుతున్న గీతన్నల బస్సు చైతన్య యాత్రను జయప్రదం చేయాలని రామాయంపేట పట్టణ గౌడ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం రామాయంపేట పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ..మానుకోట నుంచి హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వరకు ఆగస్టు 2 నుంచి 18వ తేదీ వరకు కొనసాగనున్న చైతన్యయాత్రలో గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గీత కార్మికుల పింఛన్‌ను రూ.4 వేలుకు, ప్రమాద ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, వృత్తిదారులందరికీ కాటమయ్య రక్షణ కవచాలను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీవో ప్రకారం 50 ఏళ్లు పైబడిన గీత కార్మికులందరికీ పింఛన్ మంజూరు చేయాలని కోరారు.అలాగే ఆగస్టు 18న సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దంతేపల్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం : సర్పంచ్ మస్కూరు బలరాజ్

- కొత్త పైపులైన్ పనులు ముమ్మరం.. 10 లైన్లకు నీటి సరఫరా పునరుద్ధరణ





**రామాయంపేట, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ) :**

రామాయంపేట మండలంలోని దంతేపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన పైపులైన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామం లోని కొన్ని ప్రాంతాల్లో నీటి సర ఫరాలో ఇబ్బందులు తలెత్తడంతో ప్రజలకు వెంటనే మంచినీరు అందించాలనే లక్ష్యంతో సర్పంచ్ మస్కూరి బాలరాజు ఆధ్వర్యంలో పనులు చేపట్టారు.గ్రామంలో 10 లైన్ల కు కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు సర్పంచ్ తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లోనూ అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంపై

# పూర్ణాహుతిలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు





- వేదమంత్రోచ్ఛారణలతో మారుమోగిన విజయవిహార్ ప్రాంగణం
- వర్షా లు సమృద్ధిగా కురవాలి.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి)**

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు సుఖసంతోషాలతో, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో నిర్వహించిన వరుణ యాగం సోమవారం ఘనంగా ముగిసింది. కృష్ణా నది తీరంలోని విజయవిహార్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ యాగాన్ని 108 మంది ఋత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4:05 గంటలకు ప్రారంభించారు. గోపూజ, అంకురార్పణ, ఋష్యశృంగ పూజతో పాటు వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో యాగ కార్యక్రమాలు కొనసాగాయి. మధ్యాహ్నం 3:24 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమంతో వరుణ యాగం ముగిసింది. పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులు పూర్ణాహుతి గావించారు. వరుణ యాగం సందర్భంగా విజయవిహార్ ప్రాంగణం వేదమంత్రోచ్ఛారణలతో మారుమోగింది. ఆధ్యాత్మిక భావనతో ప్రాంగణం నిండిపోయింది. యాగాన్ని ప్రజలు వీక్షించేలా జిల్లా యంత్రాంగం ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, సుదర్శన్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, సాగునీటి వనరులు నిండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధల మధ్య యాగం విజయవంతంగా ముగిసింది. వేదమంత్రోచ్చారణలతో మారుమోగిన విజయవిహార్ ప్రాంగణం.. భక్తిశ్రద్ధలతో ముగిసిన వరుణ యాగం.

# గొడ్డలితో జర్నలిస్టును హత్య చేసేందుకు యత్నం.. ప్రాణభయంతో 112కు ఫోన్

- మనోహరాబాద్ మండలం రామయ్యపల్లిలో జర్నలిస్టుపై దాడికి యత్నం
- "నిన్ను చంపేస్తాను" అంటూ గొడ్డలితో వెంబడించిన వ్యక్తి
- ప్రాణభయంతో 112కు ఫోన్.. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన జర్నలిస్టు శివ గౌడ్

**మనోహరబాద్, 10 ఆగష్టు ( నవజ్యోతి ప్రతినిధి నవీన్ ) :**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రామయపల్లి గ్రామంలో జర్నలిస్టు శివ గౌడ్‌పై గొడ్డలితో దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. రామయ్యపల్లి గ్రామంలోని ఇండస్ మెడికేర్ సమీపంలో వెళ్తున్న సమయంలో నీలం పాండు గౌడ్ పొలం వద్ద శివ గౌడ్ ఆగి చూడగా, అక్కడ ఉన్న జక్కల కిష్టయ్య "ఇక్కడ ఎందుకు ఆగావురా.. నిన్ను చంపేస్తాను" అంటూ గొడ్డలితో వెంబడించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ప్రాణభయంతో వెంటనే 112కు ఫోన్ చేసి ఆదివారం ఉదయం సమాచారం అందించిన జర్నలిస్టు శివ గౌడ్, అనంతరం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి, తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషికి ఫలితం..!

### కుషాయిగూడ–చర్లపల్లి అభివృద్ధికి రూ.6.69 కోట్ల నిధులు మంజూరు

- **కుషాయిగూడకు రూ.4.32 కోట్లు..**
- **చర్లపల్లికి రూ.2.37 కోట్లు**
- **మౌలిక వసతుల అభివృద్ధికి భారీగా నిధులు**



**ఉప్పల్, ఆగష్టు 10,(నవజ్యోతి ప్రతినిధి) : **

ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంతో పాటు కుషాయిగూడ, చర్లపల్లి ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న కృషికి ఫలితం లభించింది. ఆయా ప్రాంతాల అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.6.69 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మంజూరైన నిధుల్లో కుషాయిగూడ అభివృద్ధి పనులకు రూ.4.32 కోట్లు, చర్లపల్లి అభివృద్ధి పనులకు రూ.2.37 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, కాలనీల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు మార్గం సుగమమైంది.ప్రజా సమస్యల పరిష్కారం, కాలనీల అభివృద్ధి, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నేమురి మహేష్ గౌడ్ తెలిపారు. "మాటల్లో కాదు… అభివృద్ధిలోనే మా నిబద్ధత" అనే నినాదంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## చీర్యాలలో 100 శాతం ఎస్ ఐఆర్ పూర్తి..!

- **బీఎల్ ఓలు, రెవెన్యూ సిబ్బందికి ఘన సన్మానం**
- **క్షేత్రస్థాయిలో సేవలందించిన సిబ్బందిని అభినందించిన కీసర డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కోలా బాలరాజ్ యాదవ్**




**కీసర,ఆగస్టు 10,(నవజ్యోతి ప్రతినిధి) :**

చీర్యాల గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్ఓలు, రెవెన్యూ అధికారులను కీసర డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కోలా బాలరాజ్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిబ్బందికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో బీఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో చేసిన కృషిని ఈ సందర్భంగా కోలా బాలరాజ్ యాదవ్ అభినందించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వివరాలను సేకరించి ప్రక్రియను పూర్తి చేయడంలో సిబ్బంది అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, బీఎల్ఏ–2లు పాల్గొని సంతకాలు చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తయిన ప్రతి గ్రామంలో సంబంధిత బీఎల్ఏ–2లు తమ సంతకాలు చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు బీఎల్ఓలకు రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్ఏ–2లు, ప్రజలు అవసరమైన సహకారం అందించాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కుషాయిగూడలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

### మారుతినగర్, రెడ్డి కాలనీలో సందడి.. పాల్గొన్న బొంతు రామ్మోహన్, బొంతు శ్రీదేవి యాదవ్



**కుషాయిగూడ, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

కుషాయిగూడ డివిజన్ పరిధిలోని మారుతినగర్, రెడ్డి కాలనీలో తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నగర తొలి మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని మహిళలతో కలిసి పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు. సంవత్సరాలుగా ఆడబిడ్డలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న తీజ్ పండుగ సంప్రదాయాన్ని కుషాయిగూడ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాటలు, నృత్యాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్, బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ తీజ్ పండుగ ఆడబిడ్డల సంప్రదాయం, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి సంప్రదాయ పండుగలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, హనుమంత్ నాయక్, శ్రీనివాస్ నాయక్, కిషన్ నాయక్, నర్సింహ నాయక్, బాలు నాయక్, అరుణ నాయక్, హీరాలాల్ నాయక్, పవన్ నాయక్, జమ్లా నాయక్, చందు నాయక్, బాలాజీ నాయక్, రెడ్డి నాయక్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో ఏనుగు సుదర్శన్ రెడ్డి..

- **అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**

**ఘట్కేసర్, ఆగస్టు 10,(నవజ్యోతి ప్రతినిధి):**



మేడ్చల్ నియోజకవర్గంలో బోనాల పండుగ వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. సోమవారం పోచారం డివిజన్ పరిధిలోని వెంకటాపురం గ్రామం, పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్ కాలనీలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ సంఘాలు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అలంకరించిన బోనాల బండి ఊరేగింపుల్లో ఆయన పాల్గొని భక్తులతో కలిసి పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు. డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాలు, భక్తుల నినాదాలతో ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాలను సందర్శించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ నిర్వాహకులు మరియు స్థానికులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొంటూ ఆనందాన్ని పంచుకోవడం సంతోషకరమన్నారు. ప్రతి ప్రాంతంలో వేడుకలు ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ నిరుడు రామారావు ముదిరాజ్, మేడిపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జమ్ముల ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం నాయకుడు బండారు పవన్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, బీజేవైఎం అధ్యక్షుడు జశ్వంత్ గౌడ్, బీజేవైఎం నాయకులు అశోక్ గౌడ్, నిరుడు వినోద్ ముదిరాజ్, ప్రశాంత్, శివ, బాలకృష్ణ, ధనుష్ ముదిరాజ్ తదితరులతో పాటు కాలనీ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాప్రా బోనాల ఉత్సవాల్లో కాంగ్రెస్ జోష్..!

### అమ్మవార్లను దర్శించుకున్న పరమేశ్వర్ రెడ్డి

**కాప్రా, ఆగష్టు 10,(నవజ్యోతి ప్రతినిధి)**



: ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కాప్రా డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాయిరాంనగర్, ఇందిరా నగర్, సాయిబాబానగర్, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాల్లోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ నల్లపోచమ్మ దేవాలయం–సాయిరాంనగర్, నల్లపోచమ్మ ఆలయం–ఇందిరానగర్, ఎల్లమ్మ దేవాలయం–సాయిబాబానగర్, పోచమ్మ ఆలయం–సాయిరాంనగర్, పోచమ్మ ఆలయం–ఎల్లారెడ్డిగూడలో జరిగిన బోనాల వేడుకల్లో పరమేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.

**తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక**

ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కాప్రా డివిజన్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,సీతారాం రెడ్డి,డీసీసీ కార్యదర్శి మురళి,బట్టల శ్రీనివాస్,కొబరి నాగరాజు, జిల్లా మైనారిటీ చైర్మన్ అజీజ్,భూపాల్ రెడ్డి,విఠల్ నాయక్,వంపుగూడ డివిజన్ అధ్యక్షుడు టీలు యాదవ్,కాప్రా డివిజన్ అధ్యక్షుడు తెన్నరు శ్రీహరి,పూర్ణ యాదవ్,జగదీష్,రాజు,రాకేష్ యాదవ్,లింగం,సత్యనారాయణ,ప్రశాంత్ గౌడ్,మనోజ్,ఇమ్రాన్,సంతోష్‌తో పాటు డివిజన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో దమ్మాయిగూడ.. ఘనంగా బోనాల సంబరాలు


- **అయోధ్యనగర్ లో ఘనంగా ఫలహార బండి కార్యక్రమం**
- **బోనాల వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**కీసర, ఆగస్టు 10,(నవజ్యోతి ప్రతినిధి) :**



కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్ కాలనీ 8వ వార్డులో బోనాల ఉత్సవాల సందర్భంగా పడమటి గోవర్ధన్ అలియాస్ గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాల్గవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు పాల్గొని ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రసాద్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సమ్మిరెడ్డి, మాజీ వార్డు మెంబర్ సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





- **తిప్పాపూర్ పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం.. ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ…**

**కామారెడ్డి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

బిక్కనూర్ మండలం తిప్పాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా తిరుపారి భీమ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా పీఏసీఎస్‌లు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచిం చారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తిప్పాపూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన భీమ్‌రెడ్డి రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుని సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని షబ్బీర్ అలీ సూచించారు. పీఏసీఎస్ సేవలను మరింత విస్తరించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి, మహమ్మద్ ఇలియాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి , యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ వెంకటేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పీఏసీఎస్ నూతన పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, సహకార సంఘం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు

- అవకాశాలు ఆలస్యం కావచ్చు.. అన్యాయం మాత్రం జరగదు: షబ్బీర్ అలీ...

**కామారెడ్డి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**



కాంగ్రెస్ పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తులో తగిన అవకాశాలు లభిస్తాయని, కొంత ఆలస్యం కావచ్చేమో కానీ ఎవరికీ అన్యాయం జరగదని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని గోపాలస్వామి ఆలయం సమీపంలోని సొసైటీ కార్యాలయంలో కామారెడ్డి పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా గూడెం శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో నూతన చైర్మన్, డైరెక్టర్ల అభినందన సభ, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన షబ్బీర్ అలీ నూతన చైర్మన్ గూడెం శ్రీనివాస్‌రెడ్డితో పాటు డైరెక్టర్లను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలను కాంగ్రెస్ ఎప్పటికీ విస్మరించదన్నారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన ప్రతి కార్యకర్తను గుర్తించి తగిన గౌరవం కల్పించడమే పార్టీ విధానమని తెలిపారు.

**రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని షబ్బీర్ అలీ అన్నారు. ''కాంగ్రెస్ అంటే రైతులు.. రైతులు అంటే కాంగ్రెస్'' అని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్‌కు ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. రైతులకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పీఏసీఎస్ నూతన చైర్మన్, డైరెక్టర్లు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సహకార సంఘాలు రాజకీయ పదవులకే పరిమితం కాకుండా రైతుల సంక్షేమానికి వేదికలుగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన చైర్మన్ గూడెం శ్రీనివాస్‌రెడ్డి రైతుల నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలని, డైరెక్టర్లు సమన్వయంతో సొసైటీని బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్, పండ్ల రాజు, గుడుగుల శ్రీనివాస్, అజ్మత్, భరత్, ఎడ్ల రాజిరెడ్డి, రాజా గౌడ్, నవసిలాల్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. PACS నూతన చైర్మన్, డైరెక్టర్లు, సహకార సంఘం ప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణలో కీలక దశ పూర్తి

- జిల్లాలో 6.96 లక్షల మంది ఓటర్లకు 100 శాతం ఫారాల పంపిణీ.. 87.87 శాతం డిజిటైజేషన్..

**కామారెడ్డి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**



భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మార్గదర్శకాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో ఫారాల ముద్రణ, పంపిణీ ప్రక్రియ జిల్లాలో 100 శాతం పూర్తయిందని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల పరిధిలోని 796 పోలింగ్ కేంద్రాల్లో 6,96,006 మంది ఓటర్లకు ఫారాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 6,11,568 ఫారాల వివరాల డిజిటైజేషన్ పూర్తయిందని, ఇది 87.87 శాతమని తెలిపారు. జుక్కల్‌లో 90.27, ఎల్లారెడ్డిలో 90.17, కామారెడ్డిలో 83.96 శాతం డిజిటైజేషన్ పూర్తయినట్లు పేర్కొన్నారు. మొత్తం 84,438 ధ్రువీకరణ కాని ఫారాలు నమోదయ్యాయని తెలిపారు. సవరణలో భాగంగా మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, మరోచోట ఓటరుగా నమోదైనవారు, గైర్హాజరైన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం ఓటర్లు తమ పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిబంధనల ప్రకారం సవరణలు, అభ్యంతరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో కృషి చేసిన ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులను కలెక్టర్ అభినందించారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

- అంబేద్కర్ స్టేడియం, తారా డిగ్రీ కళాశాల ప్రాంగణాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**



సంగారెడ్డి పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబంధించి అంబేద్కర్ స్టేడియం, తారా డిగ్రీ కళాశాల ప్రాంగణాలను సందర్శించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా భద్రత, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్, సభా వేదిక, ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ అధికారి, రహదారులు–భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో వర్కింగ్ జర్నలిస్టుల సర్వసభ్య సమావేశం

- జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ఎజెండా: జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి
- ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లపై కీలక చర్చ

**సంగారెడ్డి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**



తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు రామచంద్రాపూర్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఆర్. అనిల్ కుమార్ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణతో పాటు యూనియన్‌ను మరింత బలోపేతం చేసే అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు తదితర సంక్షేమ అంశాలను సమావేశంలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు. ఇంకా అక్రిడిటేషన్ కార్డులు అందని అర్హులైన జర్నలిస్టులందరికీ వాటిని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్‌తో పాటు జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ నాయకులు, ఈసీ సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొనాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా నిర్వహిస్తున్న ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని బండారు యాదగిరి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# వర్షా లతో క్రమంగా పెరిగిన నిజాంసాగర్ నీటిమట్టం..

ఆగస్టు 10 సాయంత్రానికి 1,400.55 అడుగులకు చేరిన నీటిమట్టం...

**నిజాంసాగర్, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి) : -**



– నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం వర్షాల కారణంగా క్రమంగా పెరుగుతూ వచ్చింది. జూలై 2న ప్రాజెక్టులో నీటి పరిస్థితి తక్కువగా ఉండగా, అనంతరం కురిసిన వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరడంతో రోజురోజుకు నీటిమట్టం పెరిగింది. జూలై 2న ఉదయం 6 గంటలకు నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 1,394.70 అడుగులుగా నమోదైంది. పూర్తి స్థాయి నీటిమట్టం 1,405 అడుగులు కాగా, ఆ సమయంలో ప్రాజెక్టులో 6.635 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో లేకపోగా, ఆవిరి నష్టాల కారణంగా 135 క్యూసెక్కుల నీరు తగ్గింది. ఆ తర్వాత కురిసిన వర్షాలతో ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు చేరుతూ వచ్చింది. దీంతో నీటి నిల్వ కూడా క్రమేపీ పెరిగింది. తాజాగా ఆగస్టు 10 సాయంత్రం 6 గంటలకు ప్రాజెక్టు నీటిమట్టం 1,400.55 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 11.949 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 1,358 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. జూలై 2తో పోలిస్తే ఆగస్టు 10 నాటికి నీటిమట్టం 5.85 అడుగులు, నీటి నిల్వ 5.314 టీఎంసీలు పెరిగింది. వర్షాలు కొనసాగడంతో నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వ మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కీసరగుట్టకు పోటెత్తిన భక్తజనం..!

- సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు
- అభిషేకాలు, ప్రత్యేక పూజలతో మార్మోగిన కీసరగుట్ట

**కీసర,ఆగస్టు 10,(నవజ్యోతి ప్రతినిధి):**



సోమవారం కావడంతో కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం శివారాధనకు విశేష ప్రాధాన్యం ఉండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో కీసరగుట్టకు చేరుకున్నారు. స్వామివారికి నిర్వహించిన అభిషేక కార్యక్రమాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.భక్తుల రద్దీ నేపథ్యంలో దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకపోకలు, దర్శన ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.భక్తుల శివనామస్మరణ,ప్రత్యేక పూజలు, అభిషేకాలతో కీసరగుట్ట ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి కొనసాగింది.

# స్వాతంత్య్ర సమరయోధుల స్మరణ కోసమే హర్ ఘర్ తిరంగా

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి: కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**కామారెడ్డి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన క్యాంపు కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ నేటి తరానికి వారి సేవలను గుర్తు చేయడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

# రాజంపేట 15వ వార్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

చీకటితో ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల ఆవేదన





**సంగారెడ్డి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

సంగారెడ్డి పట్టణ పరిధిలోని రాజంపేట 15వ వార్డులో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి కారణంగా రాత్రివేళ రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. వీధుల్లో తగినంత వెలుతురు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు ఇతర భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రాజంపేట 15వ వార్డులో అవసరమైన ప్రాంతాలను గుర్తించి వీలైనంత త్వరగా వీధి దీపాలను ఏర్పాటు చేయాలని స్థానిక కౌన్సిలర్‌ను కోరారు. మున్సిపల్ అధికారులు కూడా స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా కొమ్ము రాజేష్

**మంచిర్యాల, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**



జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్గా వాస్తవ గమ్యం ఎడిటర్ కొమ్ము రాజేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంక్షేమ సంఘం నాయకులు, ప్రతినిధులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేస్తూనే కార్మిక, శ్రామిక వర్గాల సంక్షేమం కోసం ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. కొమ్ము రాజేష్ నాయకత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ము రాజేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకత్వానికి, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో యూనియన్‌ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తరించేందుకు, జర్నలిస్టులు హక్కుల సాధన కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## జిఎం కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల మహా ధర్నా





**మందమర్రి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయు నాయకుల ఆధ్వర్యంలో సోమవారం మహా ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా జిఎం రాధాకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ సంఘాల నాయకులు మాట్లాడుతూ, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో వెంటనే 12వ వేజ్ బోర్డు కమిటీని ఏర్పాటు చేసి, వేతన చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ, ఏరియా నాయకులు దాగం మల్లేష్, ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సెక్రటరీ కాంపెల్లి సమ్మయ్య, ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, రామ్ శెట్టి నరేందర్, సీఐటీయూ అధ్యక్షుడు సాంబార్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, హెచ్ఎంఎస్ ఏరియా నాయకులు పార్వతి రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు పిట్ కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటింటా త్రివర్ణం.. ప్రతి గుండెలో దేశభక్తి

### హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బీజేపీ నాయకుల పిలుపు

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 10 (డీడీ9 వార్త):**

గోదావరిఖనిలోని తిరుమలనగర్ వద్ద సోమవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ కొమ్ముల స్వామి ఆధ్వర్యంలో, మండల అధ్యక్షురాలు అపర్ణ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు మాది కొండ శ్రీనివాస్ పూలమాల సమర్పించగా, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని, ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ పతాకం పట్ల గౌరవాన్ని, దేశభక్తి భావాన్ని ప్రతి కుటుంబంలో చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర నాయకులు కొమ్ముల మహేష్, కందుల సంధ్యారాణి, కొండపర్తి సంజీవ్, సుల్వ లక్ష్మి నారాయణ, మాచా విశ్వాస్, భారతి, కోడూరి రమేష్, సాగర్, బుంగా మహేష్, పుప్పాల కుమార్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలతో దేశభక్తి నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుదామని నాయకులు పిలుపునిచ్చారు.

# రాహుల్ సభ సక్సెస్‌తోనే నన్ను రాజకీయంగా టార్గెట్ చేశారు: జగ్గారెడ్డి

- **పీడీ యాక్ట్‌తో ఏడాది జైలుకు పంపేందుకు కుట్ర జరిగిందని ఆరోపణ**
- **ఇన్నాళ్లు బాధను నాలోనే దాచుకున్నా.. రివెంజ్ పాలిటిక్స్‌కు దూరమని స్పష్టం**

**సంగారెడ్డి, ఆగస్టు 10 (నవజ్యోతి ప్రతినిధి):**

2017లో సంగారెడ్డిలో నిర్వహించిన రాహుల్‌గాంధీ సభ విజయవంతం కావడంతోనే తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు అప్పటి మంత్రి హరీశ్‌రావు ప్రయత్నించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ బీఎల్ఏల సమావేశంలో ఆయన గతంలో జరిగిన పలు పరిణామాలను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.

2017లో సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరడంతో రాహుల్‌గాంధీ సభకు ఏర్పాట్లు చేశామని జగ్గారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నుంచి వలసలను అడ్డుకోవాలనే లక్ష్యంతో నిర్వహించిన ఆ సభకు సుమారు మూడు లక్షల మంది హాజరయ్యారని, సభ నిర్వహణ కోసం రూ.6.5 కోట్ల వరకు అప్పులు చేశానని చెప్పారు. సభ విజయవంతమైన తర్వాతే తనను రాజకీయ లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు.



### 'పీడీ యాక్ట్ పెట్టేందుకు ప్రయత్నించారు'

తన ఆస్తులు, భూ వ్యవహారాలపై పోలీసు, విజిలెన్స్ అధికారులతో విచారణలు చేయించారని జగ్గారెడ్డి ఆరోపించారు. తనపై అనేక పిటిషన్లు వేయించి పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి ఏడాది పాటు జైలుకు పంపేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. తనకు అప్పులు ఇచ్చిన వారితో ఫిర్యాదులు చేయించేందుకు, కరపత్రాలు వేయించేందుకు కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని ఆరోపించారు. తాను చెల్లించాల్సిన డబ్బును తామే ఇస్తామని కూడా వారికి హామీ ఇచ్చారని, అయినప్పటికీ వారు అందుకు అంగీకరించలేదని చెప్పారు. అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ వద్ద కూడా తనపై పీడీ యాక్ట్ ప్రయోగించే అంశంపై సమావేశం జరిగిందని జగ్గారెడ్డి ఆరోపించారు. చివరకు తనపై పాస్‌పోర్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని పేర్కొన్నారు.

### మెడికల్ కాలేజీ విషయంలోనూ పోరాటమే

2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు వెళ్లాయని, తెలంగాణ ఏర్పడిన తర్వాత దానిని సిద్దిపేటకు తరలించారని జగ్గారెడ్డి ఆరోపించారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ సాధించేందుకు తాను మూడేళ్లపాటు పోరాటం చేశానని చెప్పారు.

### 'నా బాధ నా భార్యకు కూడా చెప్పలేదు'

"ఇన్నాళ్లు ప్రజలు నా ఆటపాటలనే చూశారు. కానీ నేను ఎదుర్కొన్న బాధ, ఆవేదన నాకు మాత్రమే తెలుసు. ఈ విషయాలను నా భార్యకు కూడా చెప్పలేదు. రాహుల్‌గాంధీకి సైతం పూర్తిగా తెలియదు. ఇప్పుడు సంగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు, మీడియా, ప్రజలకు వాస్తవాలు తెలియాలనే చెబుతున్నాను" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# అసలు గోదావరిఖని లో ఏం జరుగుతుంది.....?

- **అక్రమ కట్టడాలని ఇబ్బంది పెడుతున్న సింగరేణి చర్యలను ఖండించిన టిఎన్టియుసి.**

**రామగుండం ఆగష్టు 10:**

రామగుండం నియోజకవర్గం లో రోడ్డు వెడల్పు పేరిట బాధిత షాపింగ్ లకు పర్మిషన్ ఇస్తున్నారు.. తీరా కట్టుకున్నాక పర్మిషన్ లేదంటూ కూలగొట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన నిమ్మకాయల ఏడుకొండలు.గోదావరిఖని చౌరస్తా, తిలక్ నగర్, ఎల్. బి నగర్ లో కూల గొట్టడాన్ని టి ఎన్ టియు సి నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు తీవ్రంగా ఖండించారు. ఇక్కడ ప్రజా పాలన నడుస్తుందా ప్రజా కంటక పాలన నడుస్తుందా అర్థం కావడం లేదని ఒకపక్క అభివృద్ధి అంటూ నూతన నిర్మాణాలు లబ్ధిదారులకు న్యాయం అంటూనే మరోపక్క సింగరేణి యాజమాన్యం ఒక మాట మున్సిపల్ అధికారులు మరొక మాట ప్రజాప్రతినిధులు మరో విధంగా మాట్లాడుతూ ప్రజలను బాధితులను లబ్ధిదారులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్న ఈ రాజకీయ క్రీడలు ఆపాలని నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని లేని పక్షంలో టిడిపి టిఎన్టీయూసీ పక్షాన ఆందోళన తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా క్వార్టర్స్ పక్కన సింగరేణి కార్మికులు పిల్లల పెద్దవాళ్ళు అయిన తర్వాత రేకుల షెడ్లు నిర్మించుకుంటే అవి కూడా తీయాలని సింగరేణి యాజమాన్యానికి నోటీసులు ఇవ్వడం సరైన విధానం కాదు తక్షణమే వాటికి కూడా సింగరేణి యాజమాన్యమే పర్మిషన్స్ ఇచ్చి నిర్మించుకునే సదుపాయం కల్పించాలని సింగరేణి కాలరీస్ లేబర్



యూనియన్ టి ఎన్ టి యుసి డిమాండ్ చేశారు.కే నిమ్మకాయలు ఏడుకొండలు సింగరేణి కాల రిస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, టి మణిరామ్ సింగ్ సింగరేణి కాలరిస్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రటరీ, ముదుగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు టిఎన్టియుసి కోశాధికారి, కొండి శ్రీనివాస్ పెద్దపల్లి పార్లమెంట్ టి ఎన్ టి యుసి ప్రచార కార్యదర్శి, బెక్కం వీరేందర్ మాజీ టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,కామెర రాజబాబు రామగుండం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు, సుందిళ్ల స్వామి ఎస్సీ సెల్ కార్పొరేషన్ మాజీ కార్యదర్శి.తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా నగర్ లో ఆషాడ మాస గోరింటాకు మహోత్సవ కార్యక్రమం

**రామగుండం ఆగష్టు 10:**

ఈరోజు స్థానిక దుర్గా నగర్ కాలనీలో ఆషాడ మాస గోరింటాకు వేడుకలు మహిళా సోదరీమణులందరూ కలిసి అట్టహాసంగా సంబురం అంబురాన్ని అంటేలా ఆనందోత్సాహాల మధ్య జరిగాయి ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాజ్ ఠాకూర్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి సింగ్ రాజ్ ఠాకూర్ మరియు 47వ డివిజన్ కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి పాల్గొన్నారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మనాలి సింగ్ రాజ్ ఠాకూర్ జ్యోతి ప్రజ్వలన చేసి మహిళ సోదరీమణులకు గోరింటాకు పెట్టి అందరిని అభినందించారు వారు మాట్లాడుతూ ఈ ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతిలో భాగమని ఇలాంటి



వేడుకలను దుర్గా నగర్ మహిళలందరూ ఒకచోట చేరి అందరి సమక్షంలో జరుపుకోవడం అభినందనీయం అన్నారు రామగుండం అభివృద్ధి ప్రదాత రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కూడా దుర్గా నగర్ నివాసికావడం మీ అందరిలో మేము ఒక్కరం అవ్వడం ఆనందంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమం దుర్గా నగర్ కాలనీ అధ్యక్షులు పందిళ్ళ బుచ్చి రెడ్డి అధ్యక్షతన జరగగా జనరల్ సెక్రెటరీ కంది రవీందర్ రెడ్డి స్వాగత ఉపన్యాసము చేయగా కమిటీ ముఖ్య సలహా దారులు పొలసాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంథని సంపత్ సలహా దారులు స్వామి గౌడ్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఉమ్మెత్తల దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు కరివేద సత్యనారాయణ రెడ్డి ట్రెజరర్ కొల్లూరి సుధాకర్ కల్చరల్ సెక్రటరీ కొల్లూరి విజేందర్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్ కమిటీ నాయకులు ఎతిరాజు సురేష్ మల్లేశం మల్లేశ్వరరావు కేశవులు సిహెచ్ తిరుపతి గారు మరియు మహిళా సోదరీమణులు వందల సంఖ్యలో పాల్గొని గోరింటాకు వేడుకలను విజయవంతం చేశారు.ఈ వేడుకలను మహిళా సోదరి బాలసాని పద్మ స్వామి గౌడ్ చక్కగా ఆర్గనైజ్ చేశారు.<ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న దుర్గా నగర్ మహిళా మణులకు మరియు సోదరులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు.

# ఏబీఏపీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా అందె సదానందం.. కార్యదర్శిగా వేదాంతం శేషుకుమార్

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 10 :**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్రస్థాయి సమావేశంతో పాటు పెద్దపల్లి జిల్లా సమావేశం ఆదివారం ఎన్టీపీసీ శ్రీమయి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పుల్లంరాజు, కార్యదర్శి దూశెట్టి భాస్కర్, కోశాధికారి పోతరాజుల రమేష్, జాతీయ సభ్యుడు పోతుగంటి గంగాధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏబీఏపీ విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణ, అయ్యప్ప తత్వం, దీక్ష నియమాలు–విశిష్టత, సంస్కృతి పరిరక్షణ, సనాతన ధర్మం, ఆచార వ్యవహారాల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక తీర్మానాలు చేశారు. ఎన్నికల అధికారులు టి.వి. పుల్లంరాజు, పోతుగంటి గంగాధర్ పర్యవేక్షణలో ఏబీఏపీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అందె సదానందం, ఉపాధ్యక్షులుగా అమ్మరాజు, ముత్యాల సతీష్, కార్యదర్శిగా వేదాంతం శేషుకుమార్, సంయుక్త కార్యదర్శులుగా బొల్లం రవీందర్ గౌడ్, మారీడు మురళీకృష్ణ, కోశాధికారిగా



పల్లెర్ల జగన్, జిల్లా కమాండంట్‌గా కనకమేడ ప్రణీత్, పీఆర్వోగా ఆర్.ఎస్. మూర్తితో పాటు మరో ఎనిమిది మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ ప్రతినిధులు కందిమల్ల అంజయ్య, ముత్యం రాజు, మిట్టపల్లి సంపత్‌రావు, బయన సంతోష్, రజనీకాంత్, సదరం శ్యామ్‌సుందర్, అర్చకులు పాపిట్ల రాజానరేంద్ర శర్మ, వాణమామలై రామాచార్యులు, అట్లూరి శ్రావణ్, ఆడెపు లక్ష్మీనారాయణ భిక్షపతి, తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, నల్ల రాజేందర్, చొక్కా లింగం, గుంపుల తిరుపతి తదితరులతో పాటు జిల్లా నలుమూలల నుంచి అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

Printed, Published, Owned by MANNE LAXMAN Printed at Saketh Publications, 312, Trinetra Complex, Sangareddy, Telangana 502001 Published from SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001 P.H: 9908123780, Email:navajyothinews@gmail.com, RNI no. TGTEL/25/A2372, EDITOR: MANNE LAXMAN